**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 17 జూన్, 2022.**

## బైజూస్‌తో ఒప్పందం రద్దు చేయాలి

రాష్ట్రంలో విద్యారంగాన్ని మరింత బలహీనపరిచే బైజూస్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

పాఠశాలలకు, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, పర్యవేక్షణ పెంచి ఖాళీ పోస్టులను భర్తీ చేయడం ద్వారా మాత్రమే విద్యారంగం బలపడుతుంది తప్ప ఇటువంటి కార్పొరేట్ సంస్థల ఒప్పందాల వల్ల మెరుగవ్వదు.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో సంస్కరణలు అమలు చేస్తోంది. పాఠశాలల కుదింపు, ఉపాధ్యాయుల తగ్గింపు ప్రభుత్వాలు తమ బాధ్యత నుండి తప్పుకోవడం ఈ సంస్కరణల లక్ష్యం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిండానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు బోధనా కార్యక్రమం అప్పజెప్పడం అసమంజసం. ఆన్‌లైన్ విద్యా బోధన ప్రత్యామ్నాయం కాదు. దీనివల్ల పేద విద్యార్థులు నష్టపోతారు. భవిష్యత్‌లో పుస్తకాలు, ఉపాధ్యాయుల అవసరం ఉండదు. మొన్న కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగం చేసిన డిజిటల్ విద్య ఎలా విఫలమయిందో విదితమే.

కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమనే ముసుగులో బైజూస్ వంటి కార్పొరేట్ సంస్థతో చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలి. ఇటువంటి ఒప్పందాలకు కోట్లాది రూపాయలు వెచ్చించే బదులు మౌలిక వసతులు కల్పించి, ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి